News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :258 | ఖమ్మం | మంగళవారం అక్టోబర్ 28, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రైతులు నష్టపోవద్దు

- మొంథా తుపాను నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- ముఖ్యమంత్రి సూచనతో కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్, తుమ్మల వీడియో కాన్ఫరెన్స్
- ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు: వాతావరణ శాఖ
- పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దు



**పలు విమాన సర్వీసులూ రద్దు**
మంగళవారం తెల్లవారుజామున 5.40 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు శంషాబాద్ నుంచి రాజమహేంద్రవరం, విజయవాడ, విశాఖపట్నం రాకపోకలు సాగించాల్సిన 31 విమానం సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు ప్రకటించారు.

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురవడంతో పాటు ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం ఈ జిల్లాలతో పాటు ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ జిల్లాల్లో కొన్ని చోట్ల 10 సెం.మీ.కుపైగా వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మరోపక్క మంగళ, బుధవారాల్లో పలు రైళ్లు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రాష్ట్రంలో తుపాను పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. మంత్రులు ఉత్తమ్, తుమ్మలతో మాట్లాడారు.

**అప్రమత్తంగా ఉండాలి: సీఎం**


మొంథా తుపాను నేపథ్యంలో ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పంట ఉత్పత్తులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రైతులకు అన్నివిధాలా సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని మంత్రులు ఉత్తమ్, తుమ్మలకు చెప్పారు.

**వరి కోతలను వాయిదా వేయాలి**

సీఎం సూచనల మేరకు మంత్రులు ఉత్తమ్, తుమ్మల సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. "మొంథా తుపాను నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సరఫరా చేయాలి. కొనుగోళ్లు పూర్తయిన వెంటనే రవాణా వసతి కల్పించి మిల్లులకు తరలించాలి. వర్షాల నేపథ్యంలో సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం, భూపాలపల్లి, ఆదిలాబాద్, ములుగు జిల్లాల్లో వరి కోతలు వాయిదా వేయాలి. మార్కెట్లలో మొక్కజొన్న, సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి. వచ్చే 45 రోజుల వరకు ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం

వివరాలు 2లో..




## మీ అల్లుడిని కంట్రోల్‌లో పెట్టుకోండి

### కేసీఆర్‌కు మంత్రి లక్ష్మణ్ సూచన



- హరీశ్ రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ కేబినెట్‌ను 'దండుపాళ్యం బ్యాచ్' అనడంపై ఆగ్రహం
- వెంటనే హరీశ్ రావు క్షమాపణ చెప్పాలని డిమాండ్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హరీశ్ రావు నోటికి వచ్చినట్లు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ మంత్రివర్గాన్ని 'దండుపాళ్యం బ్యాచ్' అంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలకు చెందిన

వివరాలు 2లో..



# రైతులు నష్టపోవద్దు

- మొదటి పేజి తరువాయి

సమన్వయంతో పనిచేయాలి. రాష్ట్రంలో ఈ సీజన్‌లో 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు గాను 4,428 కేంద్రాలు ప్రారంభించాం. ఇప్పటి వరకు 22,433 మంది రైతుల నుంచి రూ.431.09 కోట్ల విలువైన 1,80,452 టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ఈ కొనుగోళ్లకు త్వరితగతిన చెల్లింపులు జరపాలి. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు ప్రతి రోజు కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. కొనుగోలు సమయంలో అవినీతి చోటుచేసుకుంటే ఉపేక్షించేది లేదు" అని ఉత్తమ్, తుమ్మల హెచ్చరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి సుకేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఏపీలో 'మొంథా' అలజడి**

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో 'మొంథా' తుపాను అలజడి రేపుతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 'తుపాను'గా బలపడింది. సోమవారం సాయంత్రానికి చెన్నై (తమిళనాడు)కు 420 కిలోమీటర్లు, కాకినాడకు 450, విశాఖకు 500, గోపాలపుర్ (ఒడిశా)కు 670 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది క్రమంగా ఉత్తర–వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) పేర్కొంది. తర్వాత మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని అంచనా వేస్తోంది. మంగళవారం దాదాపు 18 గంటలు దీని తీవ్రత కొనసాగి, తర్వాత తుపానుగా బలహీనపడే అవకాశముంది. తీరం దాటే సమయంలో కోస్తా జిల్లాల్లో గంటకు గరిష్ఠంగా 110 కిలోమీటర్ల వేగంతో, మిగిలిన ప్రాంతాల్లో గంటకు 90 కి.మీ. వేగంతో ప్రచండ గాలులు వీయవచ్చని తెలిపింది.

**అప్రమత్తమైన ప్రభుత్వం**

తుపాను తీవ్రత దృష్ట్యా ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏపీ సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని, ఎలాంటి ప్రాణనష్టం సంభవించకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. గాలులకు విద్యుత్తు స్తంభాలు, వైర్లు తెగి పడే అవకాశం ఉండడంతో సరఫరా పునరుద్ధరణ కోసం 1,000 ప్రత్యేక బృందాలతో 12,000 మంది సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. ముంపు ముప్పు ఉన్న ప్రాంతాల్లో 2,194 పునరావాస కేంద్రాలను ప్రభుత్వం సిద్ధం చేసింది.

**నేడు, రేపు 20 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం..**

మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ

కేంద్రం పేర్కొంది. గురువారం ఉత్తర కోస్తాలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావొచ్చని తెలిపింది. మంగళవారం 17 జిల్లాలకు 'రెడ్' అలర్ట్, ఐదు జిల్లాలకు 'ఆరెంజ్', మరో నాలుగు జిల్లాలకు 'ఎల్లో' అలర్ట్, బుధవారం ఎనిమిది జిల్లాలకు 'రెడ్', తొమ్మిది జిల్లాలకు 'ఆరెంజ్', మరో నాలుగు జిల్లాలకు 'ఎల్లో' అలర్ట్ జారీ చేసింది. సముద్రం అత్యంత అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం సూచించింది.

# మీ అల్లుడిని కంట్రోల్‌లో పెట్టుకోండి: కేసీఆర్‌కు మంత్రి లక్ష్మణ్ సూచన

- మొదటి పేజి తరువాయి

మంత్రులున్న కేబినెట్‌ను ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని అడ్లూరి లక్ష్మణ్ ప్రశ్నించారు. "మా మంత్రివర్గం దండుపాళ్యం బ్యాచ్ అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రివర్గం స్టువర్ట్‌పురం దొంగల ముఠా లాంటిదా?" అని ఆయన నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల మంత్రులపై చేసిన ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, హరీశ్ రావు వెంటనే తన మాటలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ మరికొన్ని సంచలన ఆరోపణలు చేశారు. "కేసీఆర్‌కు తెలియకుండానే గతంలో హరీశ్ రావు 28 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సొంతంగా ఫండింగ్ చేశారు. ఈ విషయం తెలియడం వల్లే రెండోసారి బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చినా కేసీఆర్ వెంటనే ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు" అని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు అవినీతికి పాల్పడ్డారని గతంలో కవిత చేసిన ఆరోపణలను గుర్తు చేస్తూ, దీనిపై చర్చకు రమ్మంటే ఆయన తోక ముడిచారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను చర్చకు పంపుతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అంబేద్కర్ విగ్రహం వద్ద చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. చివరగా, "కేసీఆర్ గారూ.. దయచేసి మీ అల్లుడిని కంట్రోల్‌లో పెట్టుకోండి" అని అడ్లూరి లక్ష్మణ్ హితవు పలికారు.

## కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని స్వయంగా కవితనే హెచ్చరించారు

- మొదటి పేజి తరువాయి

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అంశంలో... రామన్నా జాగ్రత్త" అని కవితనే హెచ్చరించారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఐదు ముక్కలైందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన స్థాయికి తగిన వ్యక్తి కాదని విమర్శించారు. తాను మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు ఆయన గుంటూరులో ఇంకా చదువుకుంటున్నాడని వ్యాఖ్యానించారు. పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేయని కేటీఆర్ గురించి మాట్లాడటం అనవసరమని అన్నారు.

బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయం: చామల కిరణ్ కుమార్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం ఖాయమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదని అన్నారు. వరుస ఎన్నికల్లో ఓడిపోతే బీఆర్ఎస్ కనుమరుగవుతుందనే భయంతో హరీశ్ రావు, కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై కవిత అవినీతి ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కవిత చేసిన ఆరోపణల ఆధారంగానే హరీశ్ రావు, కేటీఆర్‌లపై ఫిర్యాదు చేశామని అన్నారు.

# అతలాకుతలం చేస్తున్న తుఫాను



**చంద్రబాబుకు మోడీ ఫోన్...అండగా ఉంటామని హామీ**

ఊహించినట్లుగానే ఏపీలో పలు జిల్లాల్లో మొంథా తుపాన్ ప్రభావం చూపుతోంది. కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరుతో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరం దగ్గరకు వచ్చే కొద్ది తీవ్ర ప్రభావం చూపుతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 18 కి.మీ వేగంతో మొంథా తుపాన్ కదులుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి చెన్నైకి 520కి.మీ, కాకినాడకి 570 కి.మీ, విశాఖపట్నంకి 600 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది. మొంథా తుపాను పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. తుపాను ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90–110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండండి ప్రఖర్ జైన్ సూచించారు.

**ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని ఫోన్**

మొంథా తుఫాన్ ఏపీపై ప్రభావం చూపుతున్న తరుణంలో సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై మోదీ ఆరా తీశారు. తుఫాన్ సమయంలో కేంద్రం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. సీఎం కార్యాలయంలో సమన్వయ బాధ్యతను కూటమి ప్రభుత్వం మంత్రి లోకేష్ కి అప్పగించింది. సీఎం ఆఫీసు నుంచే తుఫాన్ ప్రభావంపై లోకేష్ అందరు మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలను, ఇతర ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తున్నారు. మొంథా తుపాను ప్రభావాన్ని ఎప్పటికప్పుడూ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, వరద పరిస్థితిపై సీఎం ఆఫీసుకు అప్ డేట్ ఇవ్వాలని సూచించారు. ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యల కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విపత్తుల నిర్వహణ శాఖ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసింది. బాపట్ల జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండలం కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి తుపాను పరిస్థితిని సమీక్షిస్తున్నారు కలెక్టర్ వినోద్‌కుమార్, తుపాను ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రెడ్డి. ఏమైనా సాయం కావాలంటే బాపట్ల కంట్రోల్ రూమ్ నంబర్ 08643 220226కు ఫోన్ చేయాలని అధికారులకు సూచించారు. సూర్యలంక బీచ్‌కు వెళ్లే మార్గాన్ని అధికారులు మూసివేశారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దని మత్స్యకారులను హెచ్చరించారు. నిత్యావసర సరకులు, అత్యవసర మందులను అధికారులు సిద్ధం చేశారు. కలెక్టర్ వినోద్‌కుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు.**

మొంథా తుపాను దృష్ట్యా అక్టోబర్ 30 వరకు అధికారులకు సెలవులు రద్దు చేసింది ఏపీ ప్రభుత్వం. సహాయ చర్యల నిమిత్తం రూ.19 కోట్లు విడుదల చేసి తుపాను పరిస్థితిని ఎదుర్కొనేందుకు ముందుగానే సిద్ధమైంది. ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు.. సముద్రంలో 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించి కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నారు. అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరులో విద్యాసంస్థలకు ఎల్లుండి వరకు సెలవులు ప్రకటించారు. ప.గో, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవులు ఇచ్చారు.

'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్...

## అన్ని రాష్ట్రాలకు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది.

## మాజీ రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ కి నివాళు లర్పించిన ముర్ము

-మొదటిపేజీ తరువాయి

నేడు న్యూ దిల్లీ లోని భారత్ మండపంలో జరిగే అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఎ) అసెంబ్లీ ఎనిమిదవ సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.

## నేడు 'సినీ కార్మికుల' అభినందన సభ.. హాజరుకానున్న రేవంత్ రెడ్డి

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూసుఫ్‌గూడలో సినీ కార్మికుల అభినందన సభలో పాల్గొననున్నారు. ఈ సభ రేపు సాయంత్రం నాలుగు గంటలకు యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. ఇదిలా ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 31 నుంచి నవంబర్ 9వ తేదీ వరకు ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 31న సాయంత్రం 7 గంటలకు వెంగళరావునగర్, సాయంత్రం 8 గంటలకు సోమాజిగూడలో రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తారు. నవంబర్ 1న సాయంత్రం 7 గంటలకు బోరబండ, సాయంత్రం 8 గంటలకు ఎర్రగడ్డలో ప్రచారం ఉంటుంది. నవంబర్ 4న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు రహమత్ నగర్‌లో ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. నవంబర్ 5న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు యూసుఫ్‌గూడలో రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు.

నవంబర్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల మధ్య 6 డివిజన్‌లలో మోటార్ సైకిల్ ర్యాలీ, నవంబర్ 9న ఉదయం 10 గంటలకు షేక్‌పేటలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు

## ఎన్‌డిఎ, జన సురాజ్ పార్టీ ల మధ్యే పోటీ ప్రశాంత్ కిషోర్

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగం, వక్ఫ్ చట్టం అమలు నిలిపివేత, పెన్షన్ రూ. 2 వేలకు పెంపు ఇలా ప్రజలకు హామీనిస్తున్నారు. ఈ హామీల పై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ప్రశాంత్ కిషోర్ స్పందించారు. మేము ప్రతి నియోజకవర్గంలో సందర్శిస్తున్నాము. మహాఘట్బంధన్ మూడోస్థానంలో నిలుస్తుంది. ఎన్‌డిఎ, జన్ సురాజ్ పార్టీల మధ్యే పోటీ ఉంది. గత ఐదురోజుల్లో తేజస్వి యాదవ్ చేసిన ప్రకటనలకు ఏమాత్రం అర్థం లేదు. కేవలం ఎన్నికల్లో నిలబడడానికి వారు చేసే ప్రయత్నాల్లో భాగమే ఇలాంటి ప్రకటనలు చేయడం అని ఆయన అన్నారు.

## ఎన్నికల ప్రచారంలో నిర్లక్ష్యం వద్దు

-మొదటిపేజీ తరువాయి

హరిత ప్లాజాలో నిర్వహించిన అంతర్గత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వివేక్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్‌కుమార్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, పర్ణికారెడ్డి, యశస్వినీరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. నాయకులందరూ ఐక్యంగా కృషి చేసి అధిక మెజార్టీ తీసుకురావాలన్నారు. 'నేతలు కేవలం 20 నుంచి 25 మంది కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరునూ కలసి ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను వివరించి ఓటు అడగాలి. పెద్దసంఖ్యలో అనుచరులతో తిరుగుతూ హడావుడి చేయొద్దు' అని సూచించారు. మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు చర్చించారు.

## మొంథా తుఫాను ఎఫెక్ట్.. రికార్డు స్థాయిలో 100 రైళ్లు రద్దు

మొంథా తుఫాను తీరం దాటక ముందే రవాణా వ్యవస్థపై పెను ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రైల్వే వ్యవస్థ దాదాపు స్తంభించిపోయింది. విజయవాడ కేంద్రంగా పలు రైళ్లు, ఆర్టీసీ బస్సులు, విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే శాఖ రికార్డు స్థాయిలో 100కు పైగా రైళ్లను రద్దు చేసింది. ఒక్క విజయవాడ డివిజన్ పరిధిలోనే 95 రైళ్లను నిలిపివేస్తున్నట్లు అధికారులు మూడు బులెటిన్ల ద్వారా ప్రకటించారు. విజయవాడ నుంచి విశాఖపట్నం, గుంటూరు, తెనాలి, కాకినాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ప్రాంతాలకు వెళ్లే సర్వీసులతో పాటు భువనేశ్వర్, చెన్నై, హౌరా, బెంగళూరు వంటి దూరప్రాంత రైళ్లను కూడా రద్దు చేశారు. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు టికెట్ డబ్బులు తిరిగి చెల్లించేందుకు ప్రత్యేక రిఫండ్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. రోడ్డు రవాణాపై తుఫాను ప్రభావం రైల్వేతో పోలిస్తే కాస్త తక్కువగానే ఉంది. విజయవాడ నుంచి విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి వెళ్లే 22 ఆర్టీసీ బస్సు సర్వీసులను అధికారులు రద్దు చేశారు. అయితే, రవాణా శాఖ తనిఖీల కారణంగా ప్రైవేట్ బస్సులు చాలావరకు రోడ్డెక్కకపోవడంతో ప్రయాణికుల ఒత్తిడి ఆర్టీసీపై పడుతోంది. మంగళవారం నాటి తుఫాను పరిస్థితిని బట్టి మరిన్ని సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## బీజేపీకి ఓటు వేయకపోతే ఎంఐఎం బలం 8కి పెరుగుతుంది

- మొదటి పేజి తరువాయి

ఆపాలంటే బీజేపీని గెలిపించాలి. ప్రజల్లో కూడా బీజేపీని గెలిపించాలనే ఆలోచన బలంగా ఉంది" అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. 2028లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నాంది పలకాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మరోవైపు, నామినేషన్ల పర్వం ముగియడంతో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా నియోజకవర్గంలో హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా ప్రచారాన్ని ముమ్మరం చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు.

## దశదిశ కర్మకు ఆర్థిక సహాయం అందజేత



**అక్టోబర్ 27 (సీ కే న్యూస్) చేగుంట** /చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామానికి చెందిన ఎర్ర నర్సింలు కుటుంబానికి, ఆర్థిక సహాయం అందజేసిన, పెద్ద శివనూర్ గ్రామానికి చెందిన వడియారం సిద్ధిరాములు 50 కేజీల బియ్యం నేరుగా వారి కుటుంబానికి దశాదిశ కర్మకు ఆర్థిక సహాయం.అందజేయడం జరిగింది సిద్ధిరాములు మాట్లాడుతూ నిరుపేదలు ఎవరైనా ఉంటే నా వంతు సహాయం చేస్తానని అన్నాడు ఈ కార్యక్రమంలో బాలరాజ్ ఎర్రబాలు యాదయ్య రాములు కిష్టయ్య మనీష్ బాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు ఆర్డిఓ జయచంద్ర రెడ్డి





**అక్టోబర్ 27 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు, వరి కొనుగోలు కేంద్రాలపై తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి,
వరిధాన్యం కోనుగోలు సెంటర్ నిర్వహణలో పాటించవలసిన పలు జాగ్రత్తలపై, అత్యవసరమైన సలహాలు, సూచనలు, ఇచ్చి ట్యాబ్ ఎంట్రీ లో అవసరమైన సూచనలు మొదలగు వాటిపైన అవగాహనా కల్పించారు, ఈ కార్యక్రమంలో చేగుంట ఎమ్మార్వో,శివ ప్రసాద్, ఎంపీడీవో చిన్న రెడ్డి, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్,ఏపీఎం దుర్గ ప్రసాద్,ఏఈఓలు, వివిధ గ్రామాల సిఈఓలు, సిసిలు, పంచాయతీ సెక్రటేర్స్, జి పి ఓ, విఓఎస్, పీపీసీ ఇంచార్జులు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జెస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్.....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామం నందు తూము లక్ష్మీనారాయణ,,,రేణుక కుమార్తెల వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మడుపల్లి భాస్కర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీమండల యువజన విభాగం నాయకులు మడుపల్లి రాంప్రసాద్ తూము పిచ్చయ్య పాల్గొని నూతన వస్త్రాలంకరణ వేడుక సోనీ,, హేమలతలకు ఆశీర్వదించినారు

## నూతన వస్త్రాలంకరణ ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్.....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామం నందు తూము లక్ష్మీనారాయణ,,,రేణుక కుమార్తెల వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మడుపల్లి భాస్కర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీమండల యువజన విభాగం నాయకులు మడుపల్లి రాంప్రసాద్ తూము పిచ్చయ్య పాల్గొని నూతన వస్త్రాలంకరణ వేడుక సోనీ,, హేమలతలకు ఆశీర్వదించినారు

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.
జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.
లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు



రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.
పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.
ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.
బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.
సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని, తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా నని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.
ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కొరతను పరిష్కరించాలని ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో చింతకాని తహసీల్దార్ కు వినతి పత్రం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని తాహాసిల్దార్ ఆఫీస్ లో గ్రీన్ వెన్స్ డే లో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు పెద్దమండవ నుంచి ఇసుక రావటానికి పెను భారంగా మారిందని, అధిక వ్యయం చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. చిన్న మండవ మున్నేరు నుంచి ఇసుక తీసుకెళ్తే లబ్ధిదారులు తక్కువ వ్యయంతో లబ్ధి పొందుతారని కావున ఇసుక తోలేటందుకు ప్రవేట్ రైతులు తమ భూమి నుంచి ఎలాంటి రుసుము లేకుండా ఇవ్వటానికి అంగీకరిస్తూ వినతి పత్రాన్ని ఇచ్చారు అని అందజేశారు.
ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు కూపన్స్ సకాలంలో అందట్లేదని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ గారు స్పందించి జిల్లా కలెక్టర్ కి దగ్గరకు మీ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బత్తుల శ్యాంసుందర్, సిలివేరు సైదులు, మండల ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు చాట్ల చంద్రం,ఎస్సీ సెల్ మండల కార్యదర్శి తడికమల్ల రమేష్,శ్రీను, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.

- గుడి చైర్మన్,ఈవో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 27.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 31నుంచి నవంబర్ 3వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఈ నెల 31న విశ్వక్సేన ఆరాధన, అంకురార్పణ, నవంబర్ 1న ధ్వజారోహణం, శేషవాహన సేవ, భేరీ పూజా, దేవతాహ్వానం, 2న హనుమత్ వాహన సేవ, 3న ఉదయం 11గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, 4న సుదర్శన నారసింహ ఇష్టి, 5న చక్రతీర్థం, గరుడ వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నామని వేలాది మంది భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు పత్రికా ప్రకటనలో కోరారు



## ఇందిరమ్మ ఇండ్లకి ధర్వాజ నిలబెట్టే కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ కమిటీ..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలపరిధిలోని చిన్నమండవ గ్రామంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణంలో భాగంగా లబ్దిదారులు అరివికోట్ల శైలజ –ఏషోబ్, జెట్టి సుశీల – శ్రీను ల గృహలకు ఈరోజు మరొక గట్టం ధర్వాజ నిలబెట్టే కార్యక్రమం జరిగినది.. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, మండల సేవదల్ అధ్యక్షులు పర్చగాని సతీష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆత్మకూరి రవికుమార్, పర్చాగాని సీతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, వలపట్ల రమేష్, తదితరులు పాల్గొని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు...

## ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతపై హర్షం...



**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్.**

. **సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఈ నిబంధనను ఎత్తివేయడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని,జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న ఎంతోమందికి అవకాశం లభిస్తుందని అన్నారు. ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ కే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించి త్వరగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని అన్నారు.

# భద్రాచలంలో ఘనంగా “నెక్సన్ షోరూం” ప్రారంభోత్సవం.

## పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు, అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 27,**పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నందు ఎస్.ఎల్.బి.టి పెయింట్స్ %డ% జనరల్ వారు “నెక్సన్ షోరూం” ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రాచలంలో టెక్నాలజీతో కూడుకున్న “నెక్సన్ షోరూం” ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎల్బీటీ అధినేతలు సెట్టి వేణు, భూమా తేజ లు ఎమ్మెల్యే వెంకటరావుకి, పోదాం వీరయ్య కు శాలువతో సత్కరించారు. అనంతరం పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, బంధువులు ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## జి ఆర్ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
జిఆర్ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ రోలింగ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కోచ్ శ్రీరామ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల సందర్భంగా స్పీడ్ స్కేటింగ్ కోచ్ కన్నా గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని శరీరత్వానికి మానసిక వికాసానికి స్కేటింగ్ ప్రధానంగా ఉపయోగపడుతుందని వివిధ స్కూల్స్ లో నేర్పించడం జరుగుతుందన్నారు. వివిధ రకాల స్కేటింగ్ ప్రో ఇన్ లైన్ స్కేటింగ్, క్వాడ్ స్కేటింగ్, రెగ్యులర్ ఇన్ లైన్స్ కేటింగ్, పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ స్కేటింగ్ టోర్నమెంట్లో అత్యధికంగా 400 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో సెంట్ మేరీ బెటాలియన్ కాన్వెంట్ విద్యాలయ హై స్కూల్ నాగారం విద్యార్థిని రెండవ తరగతి చదువుతున్న పోస్తూ బ్లెస్సి అండర్8 గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కోచ్ శ్రీరామ్, కోచ్ కన్నా గౌడ్ రోషన్ సింగ్, వి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్ నూతన ఎంపీడీఓ గా, వంగ ప్రీతి రెడ్డి



**అక్టోబర్ 27 (సి కే న్యూస్) చేగుంట :** నార్సింగ్ నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా వంగ ప్రీతి రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టారు. ట్రైనింగ్ అనంతరం తొలి పోస్టింగ్ లో భాగంగా ప్రభుత్వం వంగ ప్రీతి రెడ్డి కి నార్సింగి మండలాన్ని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేయగా సోమవారం ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీఓ కు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని, అందుకు సంభందిత అధికారులు, మండల ప్రజలు సహకరించాలని అన్నారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ ఆనంద్ కౌడిపల్లి మండలానికి బదిలీ పై వెళ్ళారు. మండలంలో విధుల నిర్వహణ తనకు సంతృప్తిని ఇచ్చిందని, తన హయాం లో మండలానికి పలు అంశాలలో రాష్ట్రం లో తొలి, ద్వితీయ స్థానాలు రావడం హర్షణీయమని బదిలీ పై వెళుతున్న ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. విధి నిర్వహణ లో మండల ప్రజలు, అధికారుల సహాయ సహకారాలు మరువ లేనివి అని, వృతి ధర్మంలో బదిలీ ఒక భాగమని అన్నారు. నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన వంగ ప్రీతి రెడ్డి కి ఆనంద్, శుభాకాంక్షలు తెలిపారు.

# సోషల్ మీడియా తో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి.



సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ .....

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 27.**వలిగొండ పట్టణంలోని గాయత్రి హై స్కూల్ విద్యార్థులతో వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ.

సాంఘిక మాద్యమం (సోషల్ మీడియా) తో జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అపరిచిత వ్యక్తులతో పరిచయం చేసుకుని చాటింగ్ లు మీటింగ్ లతో జీవితాలని నాశనం చేసుకోవద్దని తెలియబరుస్తూ,
విద్యార్థుల తో ర్యాలి తీయడం జరిగింది. మీ ఉజ్వల భవిష్యత్తుకై పాటుపడుతూ,మీ తల్లిదండ్రుల మాట గౌరవిస్తూ, ఉపాధ్యాయుల మాట వింటూ,సమాజం లో తోటి వారిని గౌరవిస్తూ మీరు మీ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిస్సందేహంగా చెప్పొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్,
యాజమాన్యం,ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ధర్మసాగర్ మండలం ముప్పారం వేలేరు మండలాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం .

**సి కె న్యూస్ అక్టోబర్ 27 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** ధర్మసాగర్ మండలం ముప్పారం వేలూరు మండలం పీచర గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ తూకం విషయంలో తేమ విషయంలో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు.రైతులు తేమ 17శాతం లోపు ఉండేలా చూసుకోవాలని ఐకేపీ నిర్వాహకులు బస్తా 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిషన్ మాయిస్చర్ మిషన్ త్రాగు నీరు విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.కల్లానికి వచ్చిన దాన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు.వాతావరణం అనుకూలత లేని కారణంగా రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.
రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతె మిల్లర్లు కనీసం 2వేలు కూడా పెట్టరని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు.సన్న రకం ధాన్యానికి 2,389రూపాయలు సాధారణ రకం ధాన్యానికి 2,369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు.ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు.ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ మేన శ్రీనివాస్, సివిల్ సప్లై డిఎం మహేందర్ ,డిపిఎం రాజేంద్రప్రసాద్, అగ్రికల్చర్ ఎడి ,తహసీల్దార్లు సదానందం, కోమి ఎంపిడివోలు అనిల్ కుమార్ ,లక్ష్మీ ప్రసన్న ఏఈవోలు ,రాజేష్ నాయక్ కవిత ఎపిఎంలు దేవానంద్ అనిత సీసీలు సంపత్ సతీష్ నాగమణి కుడికాల రమాదేవి మహిళా సంఘాల సభ్యులు సిద్దెంకి స్వరూప ఆళ్ల రేణుక వివో ఏలు విజయ మాధవి ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సమాజాన్ని కలచివేసిన బస్సు దుర్ఘటన



- చిన్న తప్పు పెద్ద విషాదాన్ని మిగిలించింది
- ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
కర్నూల్ బస్సు ప్రమాదం యావత్ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ స్థానిక కీసర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడం ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు. చిన్న చిన్న తప్పులు, క్షణిక నిర్లక్ష్యం ఎంతటి పెద్ద విపత్తుకు దారితీస్తుందో ఈ సంఘటన మరోసారి మనకు గుర్తు చేసింది అని అన్నారు.ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా ఉండడం, నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని రవి రాజ్ రాథోడ్ సూచించారు. వాహనం నడిపే ప్రతీ వ్యక్తి ట్రాఫిక్ నియమాలను కేవలం చట్టబద్ధత కోసమే కాకుండా మానవతా బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి ఆర్థిక సహాయం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన జాగ్రత్తే మన ప్రాణాలకు రక్షణ అనే సందేశాన్ని ప్రతి ఒక్కరు గుండెల్లో ముద్రించుకోవాలనీ రవి రాజ్ రాథోడ్ ఈ సందర్భంగా తెలియజేశారు

# దళారులకు ధాన్యం విక్రయించరాదు



**అక్టోబర్ 27(సీ కే న్యూస్) చేగుంట:**మండలం చందాయిపేట గ్రామంలో సోమవారం నాడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు దాన్యం విక్రయించుకోవాలని ఇబ్రహీంపూర్,పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ సాయిలు,పేర్కొన్నారు. సోమవారం చందాయిపెట్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చెల్లించేందుకే గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. అందుకు రైతులందరూ ధరలకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్య విక్రమ్ కావాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ, సంతోష్ కుమార్, రైతులు, శ్రీనివాస్, మధు, సాయిబాబా, రమేష్, సాయి, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతపై హర్షం...

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 27.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖల ప్రభాకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఈ నిబంధనను ఎత్తివేయడానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమని,జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న ఎంతోమందికి అవకాశం లభిస్తుందని అన్నారు. ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ కే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించి త్వరగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని అన్నారు.

# నవంబర్ 2న జరిగే యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి....

- సిర్పంగి స్వామి
- సిపిఎం మండల కార్యదర్శి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 27.**
నవంబర్ 2వ తేదీన వలిగొండ మండల కేంద్రంలో జరుగు యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు
సోమవారం రోజున సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సభ్యుల మరియు శాఖ కార్యదర్శుల ఉమ్మడి సమావేశం జరిగింది
ఈ సందర్భంగా మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూ సిపిఎం పార్టీ లోని 35 సంవత్సరాల లోపు యువతి యువకుల మండల స్థాయి యువజన సమ్మేళనాన్ని నవంబర్ 2వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మేళనానికి రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు కేంద్ర రాష్ట్ర పాలకులు ఎన్నికల్లో యువతీ యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని కులం మతం పేర్లతో విభజించి వారిని ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ వారిపై చెడు వ్యసనాలు,మద్యం మత్తులో ముంచి కాలం గడుపుతున్నారని విమర్శించారు
కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి ఉద్యోగాలను కల్పించక పోవడంతోపాటు ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను ప్రోత్సహిస్తూ నిరుద్యోగాన్ని సృష్టిస్తున్నారని అన్నారు
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో పర్యావరణ కాలుష్యం కానీ వివిధ రంగాలను ప్రోత్సహిస్తూ పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలను సృష్టించాలని డిమాండ్ చేశారు
ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, బూడిద మణెమ్మ,శాఖ కార్యదర్శులు పలుసం స్వామి,మారబోయిన నరసింహ,చేగురి నగేష్, ఈర్లపల్లి నరసింహ,ఉంద్రాటి పాపయ్య, నాయకులు వేముల నాగరాజు, కొండూరు సత్తయ్య, బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇసుక ర్యాంప్ కి భూమిని స్వచ్ఛందంగా కేటాయించిన మరీదు రామకృష్ణ చిన్నమండవ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో ప్రభుత్వ ఇసుక ర్యాంప్ లేని కారణంగా గత కొన్నిరోజులనుండి ఇసుక కొరత ఏర్పడినది ఈవిషయం గమనించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు మరీదు బసవయ్య - రుక్మిణమ్మ కుమారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ వారి యొక్క స్వంత పట్టా భూమినుండి, స్వచ్ఛందంగా ఎటువంటి సెనరెంచి రుసుము లేకుండా నిరుపేదలైనా ఇందిరమ్మ లబ్దిదారులకు ఇసుకను ఏర్పాటు చేస్తానని స్థానిక మండల తహసీల్దార్ కి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (%=ఖ% ), మండల సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, మరీదు రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులుడోకుపర్తి చిన్న సత్యం చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం చిన్న మండవ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డోకుపర్తి గోపి తండ్రి డోకుపర్తి చిన్న సత్యం దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదురామకృష్ణ సెలవేరు సైదులు సేవ దళ అధ్యక్షుడు పర్సగాని సతీష్ మరీదు నరేష్ ఆత్మకూరి రవి పర్స్ గానీ వెంకటేశ్వర్లు వల్లభట్ల రమేష్ నిమ్మ తోట ముత్తయ్య గోపి తదితరులు పాల్గొన్నారు?

## ధర్మసాగర్ మండలం ముప్పారం వేలేరు మండలం పీచర ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం .



**సి కె న్యూస్ అక్టోబర్ 27 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** ధర్మసాగర్ మండలం ముప్పారం వేలూరు మండలం పీచర గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ తూకం విషయంలో తేమ విషయంలో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు.రైతులు తేమ 17శాతం లోపు ఉండేలా చూసుకోవాలని ఐకేపీ నిర్వాహకులు బస్తా 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా క్లినింగ్ మిషన్ మాయిస్చర్ మిషన్ త్రాగు నీరు విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.కల్లానికి వచ్చిన దాన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు.వాతావరణం అనుకూలత లేని కారణంగా రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోతె మిల్లర్లు కనీసం 2వేలు కూడా పెట్టరని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు.సన్న రకం ధాన్యానికి 2,389రూపాయలు సాధారణ రకం ధాన్యానికి 2,369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు.ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు.ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ మేన శ్రీనివాస్, సివిల్ సప్లై డిఎం మహేందర్ ,డిపిఎం రాజేంద్రప్రసాద్, అగ్రికల్చర్ ఎడి ,తహసీల్దార్లు , ఎంపిడివో, ప్రసన్న ఏఈవోలు ,రాజేష్ నాయక్ కవిత ఎపిఎంలు దేవానంద్ అనిత సీసీలు సంపత్ సతీష్ నాగమణి కుడికాల రమాదేవి మహిళా సంఘాల సభ్యులు సిద్ధెంకి స్వరూప ఆళ్ల రేణుక వివో ఏలు విజయ మాధవి ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేయవద్దు
- మొంథా తుఫాను దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** మొంథా తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండి, రానున్న రెండు, మూడు రోజుల పాటు పంట కోతలు చేయవద్దని జిల్లా కలెక్టర్ రైతులను కోరారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, మొంథా తుఫాన్ దృష్ట్యా ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేపట్టవద్దని తెలిపారు. పంట నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంట కోతలను రైతులు 3 రోజులు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి....

- రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల
- వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి
- రాబోయే 2 రోజుల పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి
- పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి, ధాన్యం, మొక్క వంటి పంటల కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు రాబోయే 2 రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమీషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ పంటను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు. రైతులకు నష్టం కలగవద్దు అని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరగనున్నదని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపిలో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్త పడాలని సీఎస్ సూచించారు.

వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ వానాకాలం పంట కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో రైస్ మిల్లర్ల దగ్గరనుంచి బ్యాంకు గ్యారంటీలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటీలు లేకుండా ధాన్యం అలాట్మెంట్ చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో నవంబర్ 1 నాటికి పంట కొనుగోలు కేంద్రాలను వంద శాతం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఆర్టీఓ వెంకటరమణ, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన మంత్రి తుమ్మల కృషి..
## ఖమ్మం నగరానికి మంచినీటికి శాశ్వత పరిష్కారం



- రూ.200 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అద్భుత ప్రణాళికలతో మంచినీటి సరఫరా
- 8 నెలలు మున్నేరు నుంచి సురక్షిత నీరు, 4 నెలలు పాలేరు జలాశయం నుంచి
- గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా ఖమ్మం త్రీ టౌన్ కు మంచినీరు
- ఖమ్మానికి లకారం నుంచి నీటి సరఫరా

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**
అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జి ఓ నం.747 తేదీ 25.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరథుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది. ఆయన తపనతో ఈ ప్రణాళిక రూపుదిద్దుకోగా, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరానికి అద్భుత స్థాయిలో నీటి సరఫరా వ్యవస్థను రూపొందించారు.

**మున్నేరు, పాలేరు నుంచి నీటి సరఫరా...**
నగరానికి సంవత్సరమంతా నిరంతరంగా మంచినీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు.
మున్నేరు నది నుంచి ఎనిమిది నెలలపాటు నీటి సరఫరా జరుగుతుండగా, వేసవి నెలల్లో పాలేరు జలాశయం నుంచి నీరు అందించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ విధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి నిరాటంకంగా రక్షిత నీటి సరఫరా జరిగేలా ముందు చూపుతో ప్రణాళికలు చేశారు.

**గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా త్రీ టౌన్ కు నీరు**
గతంలో నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాలకు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించబడేది. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సదుపాయాలతో అప్గ్రేడ్ చేయనున్నారు.

**ఖమ్మం నగరానికి ప్రధాన వనరుగా లకారం ....**
ఇప్పటివరకు ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతోంది. అయితే, నగర విస్తరణతో పాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న వనరులు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. దీనికి పరిష్కారంగా కొత్త పైపులైన్ వ్యవస్థలు, ఫిల్టర్బెడ్లు, పంప్హౌస్లు నిర్మించే ప్రణాళిక సిద్ధమవుతోంది.

**ఖమ్మం అభివృద్ధికి పునాది**
రక్షిత మంచినీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్లో ఖమ్మం నగర అభివృద్ధికి పునాది వేయనుంది. మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో కూడా ఈ ప్రణాళిక కీలక పాత్ర పోషించనుంది.

**మంత్రి తుమ్మల సంకల్ప ఫలితం**
గతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగర అభివృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు చూపిన చిత్తశుద్ధి, నిరంతర కృషి ఈరోజు ఫలితాలుగా మారాయి. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని, ఖమ్మం నగర ప్రజలు ముఖ్య మంత్రికి మరియు మంత్రి తుమ్మల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఆత్మ కమిటి చైర్మెన్ గా బోడ మంగీలాల్ నాయక్ ప్రమాణ స్వీకారం.

ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్), అక్టోబర్ 27,** ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా టేకులపల్లి మండలం గోలియా తండ గ్రామానికి చెందిన బోడా మంగీలాల్ నాయక్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిధులుగా స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య , వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్న మంగీలాల్ , తన చురుకుదనం, వాక్చాతుర్యంతో ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించారు . ఆత్మ కమిటీ చైర్మన్ తో పాటుగా ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి , వారితో పాటు జిల్లా అధికారులు డి ఎ ఓ, ,వ్యవసాయ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ , ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రామ్ బాబు నాయక్, ఇల్లందు డివిజన్ ఏ డి ఏ గుగులోత్ లాల్ చంద్, టేకులపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, ఇల్లందు పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ,గుండాల పి ఏ సి ఎస్ చైర్మన్, టేకులపల్లి, ఇల్లందు ఏ ఓ లు, ఏ ఈ ఓ లు, మాజీ మున్సిపల్ చైర్మన్ డి. వి , ఇల్లందు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన...

- చింతకాని మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహన్ రావు చింతకాని మాజీ సర్పంచ్ సరోజిని

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతకాని గ్రామంలో తూము లక్ష్మీనారాయణ రేణుక కుమార్తెలకు నూతన వస్త్రాలంకరణ బహుకరించి ఆశీర్వదించినారు.....

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు,కిలారు బాబురావు, కోలా నాగేశ్వరరావు , తూము శాము, వడ్రానపు పరశయ్య, మామిళ్ళ పల్లి రంగచారి, పొనుగోటి బాబు %జాఫ్రీ% మరియు తదితరులు పాల్గొనడం జరిగింది..



# చేపల విక్రయ వాహనం ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే



గీసుకొండ మండలం సి కే న్యూస్ మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక వద్ద సంగెం మండలానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.మహిళా ఆర్థిక స్వావలంబన కలిగించే ఈ విధమైన కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. చేపల విక్రయ వాహనం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకుని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల అభివృద్ధి కోసం మరిన్ని సహాయక కార్యక్రమాలు చేపడతామన్నారు


# హార్వెస్టర్,కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసిన అధికారులు



సి కే న్యూస్:మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు, హార్వెస్టర్ యజమానులతో మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది

సమావేశంలో హార్వెస్టర్ యజమానులతో అధికారులు మాట్లాడుతూ వరి కోతకు వచ్చిన తర్వాతనే వరిని కోయాలని ఆర్పిఎం18 నుండి 20వరకు ఉన్నప్పుడు మాత్రమే వరి కోయాలని సూచించారు,వరి కోసే సమయంలో తాలు లేకుండా ఉండే విధంగా చూడాలని యజమానులకు సూచించారు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లు లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదని ఎగువ ప్రాంతంలో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు కొనుగోలు సెంటర్ల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలని వరి కొనుగోలు కేంద్రాలలో వర్షాలు పడ్డ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్క రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చి ధాన్యాన్ని అమ్ముకోవాలనీ సూచించారు,ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,తాహసిల్దార్ నాగ భవాని,వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్,గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు,గ్రామ పాలన అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు

# పెద్దవంగర ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ ప్రమోద్ కుమార్ గౌడ్



సి కే న్యూస్:పెద్దవంగర ఎస్సైగా సీహెచ్ ప్రమోద్ కుమార్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఆయన వరంగల్ సీసీఎస్లో పని చేస్తూ, బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై క్రాంతి కిరణ్ ఇటీవల కేసముద్రం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా ఎస్సై ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కషి చేస్తానని అన్నారు. శాంతి భద్రతలను కాపాడేందుకు పెదవంగర మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు. నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది లింగయ్య, వెంకటయ్య, రమేష్, మోషిన్, అనిత, కళ్యాణ్, ప్రశాంత్ స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు

# ఈ ఎస్ ఐ సేవలను కాంట్రాక్టు కార్మికులు ఉపయోగించుకోవాలి

## కాంట్రాక్టర్లకు కార్మికుడి, కుటుంబ సభ్యుల పాస్ ఫోటో ఆధార్ కార్డ్ జీతం చిట్టీలు ఇవ్వండి

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),అక్టోబర్ 27 ,ఇల్లందు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి జెకె సివిల్ కాంట్రాక్టు కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో కాంట్రాక్టు కార్మిక సంఘాల, ఐక్య పోరాటం వల్లనే ఈరోజు సింగరేణిలో ఈఎస్ఐ సౌకర్యం కోసం యాజమాన్యం సర్కులర్ విడుదల చేసిందన్నారు. ఈనెల 28, 29 తేదీలలో ఇల్లందులో అవగాహన సదస్సులు జరుగుతున్నందున కార్మికులు, తమ యొక్క కుటుంబ వివరాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ప్రతి సింగరేణి కాంట్రాక్టు కార్మికుడికి ఈఎస్ఐ సేవలు అందేలా యాజమాన్యం చూడాలన్నారు. కార్మికుడి వాటా యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో, ప్రవీణ్, తరుణ్ జమున గంగ, రాజేశ్వరి సైదా మంజు, బాబురావు లింగమూర్తి చిలకమ్మ దుర్గ, విజయ కిరణ్ పీక్లా, లింగం, నవీన్ ప్రణయ్ సుమన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాలు బలికోరుతున్న టీడీపీ నకిలీ మద్యం

- రాష్ట్రంలో వేళాపాలా లేకుండా రాత్రింబవళ్లు మద్యం విక్రయాలు
- వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల ఆగ్రహం
- తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల
- కర్నూలు బస్సు ప్రమాదానికి నకిలీ మద్యమే కారణం
- 20 మంది అమాయకుల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత
- అర్ధరాత్రయినా బెల్ట్ షాపుల్లో మద్యం దొరుకుతోంది
- బస్సు ప్రమాదం తర్వాత లక్ష్మీపురం బెల్ట్ షాపు మూసేశారు
- అక్కడ మద్యం తాగిన మత్తులోనే హైవేపై బైకర్ కి ప్రమాదం
- అందుకే సీసీ టీవీ ఫుటేజీ ఇవ్వడానికి ప్రభుత్వం భయపడుతోంది
- స్పష్టం చేసిన ఆరె శ్యామల

తాడేపల్లి: సి కే న్యూస్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకుల కనుసన్నల్లో వేళాపాలా లేకుండా రాత్రింబవళ్లు నడుస్తున్న నకిలీ మద్యం కారణంగానే కర్నూలులో బస్సు ప్రమాదం జరిగి 20 మంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ నకిలీ మద్యం విక్రయాల కారణంగా నిత్యం ప్రమాదాలు, దారుణాలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. నకిలీ మద్యం కారణంగా బస్సు ప్రమాదం జరగలేదని చెప్పడానికి కూటమి ప్రభుత్వం నానాతిప్పలు పడుతోందని ఆరోపించారు. బైకర్ శివశంకర్ ప్రమాదం జరిగిన రోజున రాత్రి 7 గంటలకు, 8.30గంటలకు మద్యం తాగాడని పోలీసులు చేస్తున్న వాదన పేలవంగా ఉందని, అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో పెట్రోల్ బంకులో దొరికిన సీసీ టీవీ ఫుటేజీలో బైకర్ బాగా మత్తులో కనిపిస్తున్నాడని శ్యామల వివరించారు. బైకర్ శివశంకర్ కారణంగా ప్రమాదం జరిగిందని తెలిసిన తర్వాత అతడు అర్ధరాత్రి మద్యం కొనుగోలు చేసిన లక్ష్మీపురం బెల్ట్ షాపును టీడీపీ నాయకులు మూసేశారని, కాబట్టే సీసీ టీవీ ఫుటేజ్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం భయపడిపోతోందని ఆరె శ్యామల ఆమె స్పష్టం చేశారు. ఆమె ఇంకా ఏమన్నారంటే...

### వేళాపాలా లేకుండా రాత్రింబవళ్లు మద్యం అమ్మకాలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం ఏరులై పారుతోంది. పగలూ రాత్రీ అనే తేడాలేకుండా అర్ధరాత్రి కూడా విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. ఒకవైపు మద్యం షాపుల మాఫియా, మరోవైపు బెల్ట్ షాపుల ద్వారా దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షన్నరకు పైగానే బెల్ట్ షాపులు అనధికారికంగా నడుస్తున్నాయి. వీటిలో అధిక ధరలకు మద్యాన్ని వేళాపాలా లేకుండా విక్రయిస్తున్నారు. అందులోనూ ప్రజల జీవితాలను పణంగా పెట్టి నకిలీ మద్యం విక్రయిస్తున్నారు. ములకలచెరువులో నకిలీ మద్యం రాకెట్ గుట్టురట్టవడంతో తాము తాగేది నకిలీ మద్యమో, ఒరిజినల్ మద్యమో అర్థం కాని ఆందోళనలో మద్యం ప్రియులున్నారు. మద్యం బాటిల్‌పైన క్యూఆర్ కోడ్ ఉండేలా కొత్తగా జీవో విడుదల చేశారు. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నకిలీదో ఒరిజినల్‌దో తెలుసుకోవాలంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క బాటిలైనా స్కాన్ చేశారా? ఎక్కడైనా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వీడియోలున్నాయా? మద్యం షాప్‌లు, పర్మిట్‌రూమ్‌లు, బెల్టు షాప్‌లు అన్నీ ఏ రకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, తెలుగుదేశం మనుషులు నడుపుతున్నప్పుడు ఎవరు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు? ఎక్కడైనా, ఏ సమయంలోనైనా మద్యం యథేచ్ఛగా దొరుకుతుండటంతో మద్యం ప్రియులు విచ్చలవిడిగా తాగేసి ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. ఇంకోపక్క మద్యం మత్తులో మహిళలపై దారుణాలు పెరిగిపోయాయి. మద్యం మత్తులో దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి. అయినా మద్యం మాఫియా ఆగడాలకు కళ్లెం వేసే చర్యలు తీసుకోవడానికి మాత్రం చంద్రబాబు ముందుకు రావడం లేదు. దీంతో నేరాలకు పాల్పడినా తమకేమీ కాదనే ధైర్యమొచ్చింది. 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంచి తాగొద్దంటే ఎవరు ఊరుకుంటారు?

### బెల్ట్ షాప్‌లో మద్యం అమ్మకమే ప్రమాదానికి కారణం

కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం వెనుక నకిలీ మద్యమే కారణమని తెలిసి ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. అర్ధరాత్రి మద్యం తాగిన బైకర్ డివైడర్ ఢీకొట్టి నడిరోడ్డుపై చనిపోవడంతో ఆ బైకును ఢీకొట్టిన బస్సు మంటల్లో కాలిపోయింది. ఈ దుర్ఘటనలో బైకర్‌తో సహా 20 మంది అమాయకులు తమ ప్రాణాలు కోల్పోయారు. అందులో అభంశుభం తెలియని చిన్నారులు కూడా ఉండటం మరింత బాధను కలిగిస్తోంది. ప్రమాదానికి కారణమైన బైకర్ కి అర్ధరాత్రి మద్యం దొరక్కపోయుంటే ఆ ప్రమాదమే జరగకపోయేది. 20 మంది ప్రాణాలతో మిగిలేవారు. అక్రమార్జనే ధ్యేయంగా తెలుగుదేశం నాయకుల కనుసన్నల్లో నడుస్తున్న నకిలీ మద్యం మాఫియా కారణంగానే అమాయకులు బలైపోయారు. వారి కుటుంబాలు క్షోభను అనుభవిస్తున్నాయి. తాగిన వ్యక్తి చనిపోయాడు, అమాయకులనూ బలిగొన్నాడు. ఇంకా ఎంత మంది చనిపోతే చంద్రబాబు గారు మేల్కొంటారో అర్థం కావడం లేదు. మద్యం విచ్చలవిడిగా అమ్మడమే ప్రమాదానికి కారణం. దీన్ని తెలుగుదేశం నాయకులు కాదనగలరా? హైవే రోడ్లకు అత్యంత సమీపంలో విచ్చలవిడిగా రాత్రింబవళ్లు మద్యం అమ్మకాలు జరిపడం తప్పు కాదా? ఇది ప్రభుత్వ బాధ్యతరాహిత్యం కాదా? వ్యవస్థీకృతంగా జరుగుతున్న ఈ మద్యం మాఫియాకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలి. దీన్నుంచి ఎవరూ తప్పించుకోలేరు.

### బెల్ట్ షాప్ సీసీ టీవీ ఫుటేజీ ఎందుకివ్వడం లేదు?

రాత్రి 7 గంటలకు ఒకసారి, 8.45 గంటలకు బైకర్ శివశంకర్ లిక్కర్ తాగాడని పోలీసులే చెబుతున్నారు. ఆ సమయంలో తాగితే తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో మద్యం మత్తులో ప్రమాదం జరిగి శివశంకర్ చనిపోయాడని చెబుతున్నారు. లక్ష్మీపురంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న విషయం వాస్తవమా కాదా? బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తి తన ఇంటికి సీసీ కెమెరా కూడా అమర్చుకున్నాడు. ఆ ఫుటేజీ ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది? అతడ్ని పిలిచి పోలీసులు ఎందుకు విచారించడం లేదు? అతడ్ని విచారిస్తే ప్రభుత్వ తప్పులు బయటపడతాయని, బస్సు ప్రమాదానికి నకిలీ మద్యం విక్రయాలే కారణమని తెలిసిపోతుందని ప్రభుత్వ భయం. లక్ష్మీపురంలో ఒకటి కాదు రెండు కాదు. ఏకంగా మూడు బెల్ట్ షాపులున్న మాట వాస్తవం కాదా? దీన్ని కాదనగలరా? బైకర్ శివశంకర్ లక్ష్మీపురంలో మద్యం కొన్న బెల్ట్ షాపు కనిపించకుండా మూసేశారు. రోజూ కనిపించే బెల్ట్ షాపు ఈ బస్సు ప్రమాదం తర్వాత వెంటనే మూత వేశారంటే దాని అర్థం ప్రజలకు నిజాలు తెలియకుండా దాచేందుకేనని ఎవరికైనా అర్థం అవుతుంది. బెల్ట్ షాపు వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీని మాయం చేసి, అసలక్కడ బెల్ట్ షాపే లేదన్నట్లు బుకాయించడం చూస్తుంటే.. చంద్రబాబు ప్రభుత్వం, వారి లిక్కర్ మాఫియా ఏ స్థాయిలో బరితెగించిందో తెలుస్తుంది.

### రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం ఫ్యాక్టరీలు

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ఏకంగా చిన్నపాటి నకిలీ మద్యం ఫ్యాక్టరీలు కనిపిస్తున్నాయి. మద్యం విక్రయాలన్నీ మాఫియా కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయి. మద్యాన్ని వాళ్లే తయారు చేస్తున్నారు. వాళ్లకు చెందిన షాపుల ద్వారానే ఆ మద్యాన్ని వాళ్లే అమ్ముతున్నారు. వారికే చెందిన బెల్ట్ షాపుల ద్వారా కూడా విక్రయాలు జరుపుతున్నారు. గ్రామాల్లో ఏకంగా వేలం వేసి బెల్టు షాప్‌లు ఏర్పాటు చేశారు. వాటికి పోలీస్ రక్షణ ఇచ్చి, వారి ఆధ్వర్యంలో గ్రామాల్లో మద్యం అమ్మేందుకు ఈ మాఫియా ఎలా శ్రీకారం చుట్టింది. వాటిలోనూ నకిలీ మద్యం అమ్ముతున్నారు. బెల్ట్ షాపులే కాకుండా ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌ల ద్వారా కూడా నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రభుత్వ ఖాజానాకు వేల కోట్ల నష్టం కలిగిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతూ, వీళ్ల జేబులు నింపుకునేందుకు ఏ స్థాయికైనా దిగజారిపోయి, ఈరోజు డబ్బుల కోసం వ్యాపారం చేస్తున్న పరిస్థితులు చూస్తున్నాం. వ్యవస్థీకృతంగా నకిలీ మద్యం తయారు చేయడం, అంతే వ్యవస్థీకృతంగా డిస్ట్రిబ్యూషన్ ఛానల్స్ అన్నీ వీళ్ల కంట్రోల్‌లోకి తీసుకోవడం. వాటి ద్వారా మార్కెటింగ్ చేయడం. ఇంత ఆర్గనైజ్డ్‌గా క్రైమ్ చేయడం ఒక్క చంద్రబాబునాయుడు, ఆయన కొడుకు లోకేశ్‌కి మాత్రమే సాధ్యం. నిజంగా నకిలీ మద్యం ఫ్యాక్టరీలు పెట్టింది చంద్రబాబు నాయుడు మనుషులే. నకిలీ మద్యాన్ని తయారు చేసి, తమ మాఫియాలో భాగమైన ప్రైవేట్ లిక్కర్ షాపులకు సరఫరా చేసేదీ వాళ్లే. అక్కడే కాదు. తమ వారు నడిపే బెల్ట్ షాపులకు సప్లయ్ చేసేది కూడా చంద్రబాబు మనుషులు. అమ్మేది కూడా ఈయనకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలే. నకిలీ లిక్కర్ దందా మొత్తం నడిచేది టీడీపీ కార్యకర్తలు, వారి సిండికేట్ మాఫియా కనుసన్నల్లోనే.

ఇలాంటి వారికే చంద్రబాబు నాయుడు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసే బాధ్యతలు ఇస్తున్నాడు. అంటే దొంగ చేతికి తాళాలు ఇవ్వడం అంటే ఇది కాదా? గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో నకిలీ మద్యం యథేచ్ఛగా అమ్మేస్తున్నారు. క్యూఆర్ కోడ్ అక్కడ ఎవరు స్కాన్ చేస్తారు? కల్తీ మద్యం విచ్చలవిడిగా తయారవుతోంది అనేది కంటికి కనిపిస్తోంది. ఫ్యాక్టరీలతో సహా వీళ్ల పెట్టుబడుల్లో, ఆదాయాల్లో వీళ్లకు వీళ్లకు మనస్పర్థలు వచ్చిన చోట పట్టుబడుతున్నాయి. డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ కనిపిస్తోంది. అమ్ముతున్నది కనిపిస్తోంది. అయినా వీళ్లకే మాత్రం స్పృహ కూడా లేదు.

### నిందితులను కాపాడటానికే సిట్

నకిలీ మద్యం మాఫియా వెనుక టీడీపీ నాయకులే ఉన్నారని కళ్ల ముందు ఎన్నో ఆధారాలు కనిపిస్తున్నా, టాపిక్ డైవర్షన్ చేసి వైయస్ఆర్‌సీపీ మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వాటాల పంపకాల దగ్గర తేడా రావడంతో నకిలీ మద్యం గుట్టు బయటపడింది. దాన్ని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు చేస్తున్న కుట్రలు అన్నీఇన్నీ కావు. నాడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి ఆయన ఫ్లాష్ బ్యాక్ చూస్తే.. చేసేది ఆయనే. నెపాన్ని వేరేవాళ్ల మీదకు నెట్టేది ఆయనే. దానికి వత్తాసు పలికేది ఇదే ఎల్లో మీడియానే. చంద్రబాబే నేరాలు చేస్తాడు. అది బయటపడే సరికి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎల్లో మీడియా సిద్ధం అవుతుంది. ఒక అబద్ధాన్ని నిజమని నమ్మించడం కోసం చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పే కార్యక్రమం. అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ఇదే మోడస్ ఆపరెండీ. టాపిక్ డైవర్షన్‌లో భాగంగా ఎదుటివారిపై వారే బురద జల్లుతారు. వాళ్లే కొత్త కొత్త ఆరోపణలు చేస్తారు. వాళ్లే ఆ ఆరోపణలను నిజం చేయాలనే తాపత్రయంతో ఒక సిట్ కూడా వేస్తారు. తప్పుడు విచారణ చేస్తారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తారు. డ్రామాను నడుపుతారు. ఇదేంటని పొరపాటున ప్రశ్నిస్తే.. వారిపై కూడా ముద్ర వేసేస్తారు. వారిని కూడా జైళ్లకు పంపించే కార్యక్రమం చేస్తారు. గత చరిత్ర చూస్తే చంద్రబాబు ఏర్పాటు చేసిన సిట్ ఎప్పుడూ నిజాలు నిగ్గుతేల్చకపోగా, నిందితులను కాపాడుతుంది.

### 50 ఇళ్లకు బెల్ట్ షాపు, 2 వేల జనాభాకి మద్యం షాపు

వైయస్ఆర్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ పాలన అందిస్తే, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రివర్గంలో ఉన్న వారెవరికీ వారి శాఖల మీద తప్ప మిగతా అంశాల మీదనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిత్యం ప్రమోషన్, పబ్లిసిటీల కోసం ప్రజల సొమ్మును ఖర్చు చేస్తుంటే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతసేపటికీ హోంశాఖ మీద దృష్టి. హోంమంత్రి అనిత మాత్రం పవన్ కళ్యాణ్‌ను పొగడటమే సరిపోతుంది. మంత్రి లోకేశ్‌కి ముఖ్యమంత్రి పదవి మీద ఆశ. అంతేతప్ప నకిలీ మద్యంపైన కానీ, ఆగిపోయిన ఆరోగ్యశ్రీ మీద కానీ, గురుకులాల్లో విద్యార్థుల చావుల మీద కానీ అస్సలు మాట్లాడరు. 16 నెలలకే రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపైన తీవ్రమైన వ్యతిరేకత వచ్చేసింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విపరీతమైన స్పందన కనిపిస్తోంది. వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించి సంక్షేమ పథకాలను అందజేస్తే, కూటమి ప్రభుత్వంలో ప్రతి 50 ఇళ్లకు ఒక బెల్ట్ షాపు, ప్రతి 2 వేల మంది జనాభాకు ఒక మద్యం షాపు, దానికి అనుబంధంగా పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు చేసే ఎల్లో మీడియా చంద్రబాబును విజనరీగా కీర్తిస్తోంది. యువత కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను గ్రహించడం. రాబోయే రోజుల్లో ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఊబకాయానికి 'తిండి కోత '

ఆధునిక జీవనశైలికి అలవడిన నేటి సమాజాన్ని కలవర పెడుతున్న అతిపెద్ద సమస్య ఊబకాయం. శారీరక శ్రమ తగ్గటం, ఎక్కువసేపు కూర్చొని చేసే పనులు మాత్రమే కాదు.. అవసరాలకు మించి తినటమూ దీనికి కారణమవుతోంది. ఆహారం ద్వారా లభించే క్యాలరీల జమ, ఖర్చుల మధ్య లెక్క తప్పటం బరువు మీద గణనీయమైన ప్రభావమే చూపిస్తోంది. అందుకే తిండి మీద ధ్యాసకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఆహార పరంగా తగు జాగ్రత్తలు పాటిస్తే ఊబకాయాన్ని తగ్గించుకోవటం అసాధ్యమేమీ కాదు. కాకపోతే చిత్తశుద్ధితో ప్రయత్నించటమే కీలకం.

తిండి తింటే కండ కలగటం నిజమే. కానీ అతిగా తినటమే సమస్య. ప్రస్తుతం మన జీవనశైలి మారిపోయింది. వ్యాయామం, శ్రమ తగ్గిపోయాయి. ముడి ధాన్యాలకు బదులు బాగా పాలిష్ పట్టిన బియ్యం, మైదా పిండి వాడకం పెరిగింది. సమయం దొరక్కపోవటమో, సౌకర్యమో.. కారణమేదైనా బయటి తిండి తినటమూ ఎక్కువైంది. ఫోన్‌లో క్లిక్ చేయగానే ఇంట్లో ఆహార పదార్థాలు వాలిపోతున్నాయి. నేడు తిండి అందుబాటులో ఉండటం, తినటం ఎక్కువైందనటంలో సందేహం లేదు. దీంతో క్యాలరీల ఖర్చు కన్నా జమ ఎక్కువవుతోంది. నేటి జీవనశైలి ప్రకారం- సాధారణంగా రోజుకు 1,500-1,800 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం సరిపోతుంది. కానీ చాలామంది 2,000 కన్నా ఎక్కువే తీసుకుంటున్నారు. అంటే 200 నుంచి 500 క్యాలరీలు అదనమే అన్నమాట. ఇవి చివరికి కొవ్వుగా మారి, శరీరంలో స్థిరపడి బరువు పెరగటానికి దారితీస్తాయి. ఆహారం తగ్గించుకుంటే బరువూ తగ్గుతుందని ఇది చెప్పకనే చెబుతోంది. ఉదాహరణకు- రోజుకు 1,200 క్యాలరీలే తీసుకున్నారనుకోండి. దాదాపు 300 క్యాలరీల లోటు ఏర్పడుతుంది. అప్పుడు శరీరం శక్తి కోసం కొవ్వును వాడుకోవటం మొదలెడుతుంది. ఫలితంగా బరువూ తగ్గుతుంది.

### కొద్దిగానే తింటున్నామే..

'మేం కొద్దిగానే తింటాం. అయినా బరువెక్కుతున్నాం' అనేది చాలామంది ఫిర్యాదు. కానీ ఇది నిజం కాదు. ఆహారానికీ బరువుకూ ప్రత్యక్ష సంబంధం ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు. అయితే చాలామంది తమ ఆహార అలవాట్లలో కొన్నింటిని పెద్దగా పట్టించుకోరు. అవేవో చిన్నవనే భావిస్తుంటారు. ఉదాహరణకు టీ, కాఫీలే తీసుకోండి. 10 గ్రాముల చక్కెరతో 40 క్యాలరీలు, 100 మి.లీ. చిక్కటి పాలతో 62 క్యాలరీలు లభిస్తాయి. కొందరు నీళ్లు కలపకుండా పూర్తిగా పాలతోనే టీ, కాఫీ కాస్తుంటారు. చాలామందికి వీటితోనే రోజు మొదలవుతుంది. ఆఫీసులకు వెళ్లేవారు అక్కడా టీ, కాఫీ తాగటంతోనే పని ప్రారంభిస్తారు. ఇంట్లో ఉండేవారూ 10, 11 గంటల సమయంలో మరోసారి తాగుతారు. బంధువులు వస్తే మరోసారి. సాయంత్రం ఇంకోసారి. ఇలా మొత్తమ్మీద టీ, కాఫీలతో తెలియకుండానే 300-400 క్యాలరీలు లభిస్తాయి. ఇది అల్పాహారంతో అందే క్యాలరీలతో దాదాపు సమానం! ఏవైనా జబ్బులుంటే తప్పించి ఏమీ తినకుండా బరువు పెరగటానికి అవకాశమే లేదు.

**చిక్కటి పాలకు బదులు వెన్న తీసినవి, చక్కెరకు బదులు స్టీవియా వాడుకోవటం మంచిది.**

### నూనెతోనూ ముప్పే

అధిక బరువు అనగానే పిండి పదార్థాలు, చక్కెర మీదే దృష్టి పెడు తుంటారు. కానీ ముందుగా చూడాల్సింది నూనె. దీన్ని ఎంత తగ్గించుకుంటే అంత బరువు తగ్గే అవకాశముంది. పిండి పదార్థం, చక్కెరతో పోలిస్తే నూనెలో రెట్టింపు క్యాలరీలుంటాయి. ఒక చెంచా నూనెతోనే 50 క్యాలరీలు లభిస్తాయి.

మామూలుగా నూనె రోజుకు 25-35 గ్రాములకు మించనీయొద్దు. ఊబకాయులైతే 10 గ్రాములకే పరిమితం చేసుకోవాలి. రోజంతా రెండు చెంచాలకు మించనీయొద్దు.

### తిండి తగ్గిస్తే ఆకలేయదా?

తక్కువ తింటే శరీరానికి సరిపోతుందో లేదో.. ఆకలేస్తుందేమోననే సందేహం వద్దు. సమతులాహారంతో స్థూల, సూక్ష్మ పోషకాలన్నీ లభించేలా చూసుకుంటే ఆకలేమీ వేయదు. కొంచెం తిన్నా సరిపోయిందనే భావన కలుగుతుంది. ఆహారంలో ఏవైనా పోషకాలు లోపిస్తేనే ఏదో ఒకటి తినాలనిపిస్తుంటుంది.

### ఇవి రోజూ అందాల్సిందే

పిండి పదార్థాలు, ప్రొటీన్, కొవ్వుల వంటి స్థూల పోషకాలతో పాటు విటమిన్లు, ఖనిజ లవణాల వంటి సూక్ష్మ పోషకాలూ అత్యవసరం. నిజానికి స్థూల పోషకాలు సరిగ్గా ఒంటపట్టాలంటే సూక్ష్మ పోషకాలే కీలకం. అందువల్ల ఆహారం సమతులంగా ఉండేలా చూసుకోవాలి. బియ్యం, గోధుమ, సజ్జలు, జొన్నలు, రాగుల వంటి తృణ, చిరుధాన్యాలు.. కంది, పెసర, శనగ, రాజ్మా వంటి పప్పులు.. కూరగాయలు, ఆకుకూరలు, నూనె, పాలు, పెరుగు, మజ్జిగ, చక్కెర, బెల్లం, పండ్లు ఆహారంలో ప్రతిరోజూ ఉండాలి. పిండి పదార్థాలు, చక్కెర, బెల్లం, నూనెలు శక్తినిస్తే.. పప్పులు, పాలు, పెరుగు ప్రొటీన్ అందిస్తాయి. ఇక కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు సూక్ష్మ పోషకాలను అందిస్తాయి. వీటితో లభించే పీచు కడుపు నిండిన భావనా కలిగిస్తుంది.

### ఈ లెక్కలు చూసుకోవాలి

ఊబకాయులు పిండి పదార్థాలు ఒక మాదిరిగా, ప్రొటీన్ ఒక మోస్తరుగా.. ఆకుకూరలు, కూరగాయలైతే దండిగా.. పండ్లు కొద్దిగా తీసుకోవచ్చు. నూనె, కొవ్వులు బాగా తగ్గించేయాలి. చక్కెర అసలే వాడొద్దు. వీటిని లెక్కల ప్రకారం చూసుకుంటే- తృణధాన్యాలు రోజుకు 100 గ్రాములు మించనీయొద్దు. పప్పులు 30 గ్రాములు, నూనె 10 గ్రాములు, ఆకుకూరలు, కూరగాయలు 500 గ్రాములు (ఉదయం 250 గ్రాములు, రాత్రి 250 గ్రాములు), పండ్లు 100-150 గ్రాములు తీసుకోవాలి.

### సంప్రదాయ ఆహారమే మేలు

మన సంప్రదాయ ఆహారం చాలా సమతులంగా ఉంటుంది. పురాతన కాలం నుంచీ అన్ని పోషకాలు లభించేలా చాలా చక్కగా దీన్ని రూపొందించారు. మన భోజనంలో అన్నం, పప్పు, కాయగూర, ఆకుకూర, సాంబారు లేదా పులుసు, మజ్జిగ లేదా పెరుగు అన్నీ ఉంటాయి. చాలావరకూ తాజా ఆకుకూరలు, కూరగాయలనే వాడతాం. అదీ కూరగా వండుకోవటమే ఎక్కువ. వేపుళ్లు ఎప్పుడో గానీ చేసుకోం. రుచికోసం బోలెడన్ని మసాలా దినుసులు ఉండనే ఉన్నాయి. అన్నం కాస్త తగ్గించి కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, పండ్ల వంటివి ఎక్కువగా తింటే బరువు పెరగకుండా చూసుకోవటం పెద్ద కష్టమేమీ కాదు. మజ్జిగ, పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులు ఆరోగ్యంగా ఉండటానికీ తోడ్పడతాయి. భోజనం ఒక్కటే కాదు, మన అల్పాహారాలూ మంచివే. ఇడ్లీ, దోశ వంటి వాటిల్లో పిండి పదార్థంతో పాటు ప్రొటీన్ కూడా తగినంత అందుతుంది. ఇడ్లీలనైతే ఆవిరి మీదే ఉడికిస్తాం. అసలు నూనె అనేదే ఉండదు.

### నమూనా ఆహార నియమం ఇదీ

ఒకేసారి ఎక్కువ మొత్తం కాకుండా రోజంతా విభజించుకొని తినాలి. దీంతో కడుపు ఖాళీగా ఉందనే భావన కలగదు. ఆ సమయానికి తీసుకోవాల్సిన ఆహారం తింటే అనవసరంగా ఆకలేయదు.

### ఉదయం అల్పాహారం

గోధుమ రవ్వ ఉప్మా (దలియా), రెండు ఇడ్లీలు, నూనె వేయకుండా వేసిన దోశ, పొట్టు పెసరపప్పుతో వేసిన దోశ, రాగి జావ.. వీటిల్లో ఏదో ఒకటి అల్పాహారంగా తినాలి. అయితే ఇడ్లీ, దోశలను కొబ్బరి, పల్లీ చట్నీలతో తినొద్దు. వీటిల్లో కనిపించకుండా నూనె ఉంటుంది. బదులుగా టమోటా, పుదీనా, కొత్తిమీర, దోసకాయ చట్నీల వంటివి తీసుకోవచ్చు. సాంబారైతే ఎక్కువ కూరగాయలు, తక్కువ నూనెతో చేసినది వాడుకోవచ్చు.

**కప్పు టీ లేదా కాఫీ (వెన్న తీసిన పాలతో చేసినవి)**

### ఉదయం 10-11 గంటలకు

వెన్న తీసిన పాలతో చేసిన మజ్జిగ ఒక గ్లాసు లేదా బటర్ వేయని సూప్ లేదా కొబ్బరి నీళ్లు లేదా సలాడ్ తీసుకోవాలి.

### మధ్యాహ్న భోజనం

ఒకటిన్నర కప్పు అన్నం. ఒక కప్పు పల్చటి పప్పు. ఆకుకూరలు (150 గ్రాములు), కూరగాయల (150-200 గ్రాములు)తో వండిన కూరలు. వెన్న తీసిన పాలతో తోడుపెట్టిన పెరుగు లేదా మజ్జిగ.

సలాడ్లు కూడా తీసుకోవాలి. వీటిని పెరుగులో కలిపి అయినా తీసుకోవచ్చు.

### సాయంత్రం చిరుతిండి

ఒక కప్పు మొలకలు లేదా ఉడికించిన మొక్కజొన్నలు. మొలకల్లో పెసర్లు, బొబ్బర్లు, శనగల వంటివన్నీ ఉండేలా చూసుకోవాలి. ఊబకాయం తగ్గటానికి ఉలవలు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇవి త్వరగా మొలకెత్తవు గానీ బాగా నానినా చాలు.

**కప్పు టీ లేదా కాఫీ (వెన్న తీసిన పాలతో చేసినవి).**

### రాత్రి భోజనం

మధ్యాహ్న భోజనం మాదిరిగానే తీసుకోవాలి. కాకపోతే అన్నానికి బదులు పుల్కాలు, చపాతీ, రాగి రొట్టె, గోధుమ రవ్వ ఉప్మా, జొన్నరొట్టె వంటి వాటిల్లో ఏదో ఒకటి తినాలి.

రుచి కోసం మసాలా దినుసులు

ఆహారంలో ఉప్పు తగ్గించాలి. రుచి కోసం కొత్తిమీర, పుదీనా, టమోటా, చింతపండు, ధనియాల పొడి, గరం మసాల పొడి, అల్లం వెల్లుల్లి ముద్ద వంటివన్నీ వాడుకోవచ్చు. నిజానికి వంటలకు నూనె కన్నా వీటితోనే రుచి వస్తుంది.

మాంసాహారులైతే..

మాంసాహారులైతే పప్పు బదులు గుడ్డు, చికెన్, చేపలు తినొచ్చు. వీటిని కూరగానే వండుకోవాలి. వేపుళ్లు వద్దు. గుడ్డు పచ్చసొన రోజూ తినొద్దు. ఎప్పుడన్నా తింటే ఇబ్బంది లేదు. మాంసానికి దూరంగా ఉండటం మంచిది.

వారానికి ఒకట్రెండు సార్లు మాంసాహారం తీసుకోవచ్చు.


అదీ రోజుకు 75 గ్రాములకన్నా మించనీయొద్దు. అయితే కాలేయం వంటి అవయవాలు తీసుకోవద్దని గుర్తుంచుకోవాలి.

శాకాహారులకు ప్రొటీన్ కోసం తక్కువ కొవ్వు గల పన్నీరు అందుబాటులో ఉంది. ఇప్పుడు సోయా టోఫు వంటివీ దొరుకుతున్నాయి.



# పొద్దుపోయాక కూడా చిరుతిండ్లు... ఆరోగ్యానికి మంచిదేనా?

- రాత్రి 9 గంటల తర్వాత స్నాక్స్ తినడం ఆరోగ్యానికి హానికరం
- ఆరోగ్యకరమైనవి అయినా ప్రమాదమేనని నిపుణుల హెచ్చరిక
- పొట్ట చుట్టూ కొవ్వు, కొలెస్ట్రాల్ పెరిగే తీవ్ర ప్రమాదం
- శరీరంలోని బయోలాజికల్ క్లాక్ దెబ్బతినడమే అసలు కారణం
- తాజా అధ్యయనంలో వెల్లడి
- రాత్రి 8 గంటలలోపే తినడం మంచిదని నిపుణుల సలహా



రాత్రిపూట ఆలస్యంగా చిరుతిళ్లు తినే అలవాటు ఉందా? మీరు తినేవి ఆరోగ్యకరమైన స్నాక్స్ అయినప్పటికీ, అది మీ శరీరానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి 9 గంటల తర్వాత ఆహారం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజ్‌లో న్యూట్రిషనల్ సైన్సెస్ ప్రొఫెసర్‌గా, ప్రముఖ ఆరోగ్య సంస్థ 'జో' (%గాజు%)లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న సారా బెర్రీ ఈ విషయంపై కీలక వివరాలు వెల్లడించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ, "దాదాపు 30 శాతం మంది రాత్రి 9 గంటల తర్వాత స్నాక్స్ తింటున్నారు. ఇది వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని మా అధ్యయనాల్లో తేలింది" అని వివరించారు. రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం మందగిస్తుంది. ఫలితంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, శరీరంలో వాపు (ఇన్‌ఫ్లమేషన్), రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని సారా బెర్రీ తెలిపారు. ఇవి దీర్ఘకాలంలో గుండె జబ్బులకు దారితీసే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఆహారం తీసుకునే సమయం మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాన్ని 'క్రోనో న్యూట్రిషన్' అంటారని సారా బెర్రీ పేర్కొన్నారు. "మన శరీరంలోని ప్రతి కణంలో ఓ అంతర్గత గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. ఈ గడియారాలు పగలు, రాత్రి చక్రంతో అనుసంధానమై పనిచేస్తాయి. మనం సరైన సమయంలో ఆహారం తీసుకోనప్పుడు ఈ జీవ గడియారం లయ దెబ్బతింటుంది. దీనివల్ల ఆహారం జీర్ణమయ్యే తీరు, జీవక్రియల ప్రక్రియ మారిపోయి అనారోగ్య సమస్యలు మొదలవుతాయి" అని ఆమె శాస్త్రీయ కారణాన్ని వివరించారు.

అందువల్ల, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి సమస్యల బారిన పడకుండా ఉండాలంటే రాత్రి 9 గంటల తర్వాత ఎలాంటి స్నాక్స్ తీసుకోకపోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. వీలైతే, రాత్రి 8 గంటల లోపే చిరుతిళ్లు తినే అలవాటును ముగించడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని వారు సలహా ఇస్తున్నారు.



## గాలిలోని కొన్ని రకాల లోహాలతో ఆస్తమా తీవ్రతరం

## నికెల్, వనాడియం, సల్ఫేట్ కణాలతో ఆసుపత్రులకు బాధితులు

## కాలుష్య మిశ్రమం పెరిగితే పిల్లల్లో 10.6 శాతం ఆస్తమా కేసులు అధికం

## ఇంధన చమురు, బొగ్గు మండించడం వల్లే ఈ కాలుష్యం

# ఆస్తమా పెరగడానికి కారణాలివే... హార్వర్డ్ అధ్యయనంలో కీలక విషయాలు

వాయు కాలుష్యం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుం దని తెలిసినా, గాలిలోని కొన్ని ప్రత్యేక కణాలు ఆస్తమాను మరింత తీవ్రతరం చేసి, ఆసుపత్రి పాలు చేస్తున్నాయని ఒక కొత్త అధ్యయనం తేల్చిచెప్పింది. ముఖ్యంగా సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5లో ఉండే నికెల్, వనాడియం వంటి లోహాలు, సల్ఫేట్ కణాల వల్ల ఆస్తమా బాధితుల సంఖ్య పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయన వివరాలు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ రెస్పిరేటరీ అండ్ క్రిటికల్ కేర్ మెడిసిన్'లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధన ప్రకారం, గాలిలో ప్రమాదకర కాలుష్య కారకాల మిశ్రమం ప్రతి పది శాతం పెరిగినప్పుడు, ఆస్తమా కారణంగా ఆసుపత్రులలో చేరే పిల్లల సంఖ్య 10.6 శాతం పెరిగింది. అలాగే 19 నుంచి 64 ఏళ్ల వయసున్న పెద్దలలో ఈ పెరుగుదల 8 శాతంగా నమోదైంది. నికెల్, వనాడియం, సల్ఫేట్, నైట్రేట్, బ్రోమిన్, అమ్మోనియం వంటివి ఈ దుష్ప్రభావానికి ప్రధాన కారణాలని అధ్యయనం స్పష్టం చేసింది. ఈ విషయంపై హార్వర్డ్ టి.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, అధ్యయన రచయిత జోయెల్ స్క్వార్ట్జ్ మాట్లాడుతూ, "ఆస్తమా కేసులను తగ్గించాలంటే, ఈ కాలుష్య కారకాల మూలాలను నియంత్రించాలి. ఇంధన నూనెలు, భవనాల్లో వాడే హెవీ ఆయిల్స్ మండించడం వల్ల నికెల్, వనాడియం గాలిలో కలుస్తాయి. బొగ్గును మండించడం ద్వారా సల్ఫేట్లు విడుదలవుతాయి. బొగ్గు ఆధారిత ప్లాంట్లలో స్క్రబ్బర్లు వాడటం లేదా ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగి ంచడం ద్వారా వీటిని అరికట్టవ చ్చు" అని వివరించారు .గతంలో జరిగిన చాలా అధ్యయనాలు కేవలం పీఎం 2.5 కాలుష్యం మొత్తాన్ని లేదా విడివిడి కణాలను మాత్రమే పరిశీలించాయి. కానీ ఈ కొత్త అధ్యయనంలో మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించి 4,69,005

ఆస్తమా కేసులను విశ్లేషించారు. వాతావరణ ఉష్ణోగ్రత, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, పీఎం 2.5లోని ఏయే కణాలు ఆస్తమాపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయో ప్రత్యేకంగా గుర్తించారు. తక్కువ సమయంలో ఈ కణాలు ఎలాంటి ప్రభావం చూపుతాయనే దానిపై మరింత లోతైన అధ్యయనం అవసరమని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.



# నాని- సుజీత్ మూవీ మొత్తం అక్కడే.. రిలీజ్ ఎప్పుడంటే?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, యంగ్ డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్ లో ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. నిజానికి సుజీత్ తన చివరి మూవీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ కన్నా ముందే నాని సినిమాను ప్రకటించారు. ఆ తర్వాత ఏడాది దాటినా ఒక్క అప్డేట్ ఇవ్వలేదు.దీంతో సినిమా రద్దు అయిందని అనేక రూమర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని ఓజీ ప్రమోషన్స్ లో సుజీత్ ఖండించారు. నానితో తాను మూవీ చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఆ సినిమాకు సంబంధించి పలు విషయాలు కూడా పంచుకున్నారు. రీసెంట్ గా దసరా పండుగ సందర్భంగా సినిమాను లాంఛనంగా ప్రారంభించారు.హైదరాబాద్ లో అక్టోబర్ 3వ తేదీన పూజా కార్యక్రమాలు జరగ్గా.. వేడుకకు సీనియర్ హీరో వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. మూవీ టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని అప్పుడు మేకర్స్ తెలిపారు. మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నామని చెప్పారు.


అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో సినిమాకు సంబంధించిన కీలక అప్డేట్ వైరల్ గా మారింది. సినిమా కోసం 70 రోజుల షూటింగ్ షెడ్యూళ్లను మేకర్స్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. మూవీకి సంబంధించిన మేజర్ పోర్షన్ ఫారిన్ లోనే జరగనుందని సమాచారం. ఇప్పటికే పలు దేశాల్లో లొకేషన్స్ కూడా సెట్ చేసుకున్నట్లు వినికిడి.వచ్చే ఏడాది దసరా కానుకగా సినిమాను రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే షూటింగ్ కాస్త లేట్ అయితే.. 2026 డిసెంబర్ లో విడుదల అవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ సినిమా.. సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగం కాదని సమాచారం. ఇంతకు ముందు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశారు సుజీత్.తన డెబ్యూ మూవీ రన్ రాజా రన్ లో నాని మూవీ ఉంటుందని చెప్పారు. డార్క్ కామెడీకి కాస్త యాక్షన్ జోడించి చేస్తున్నట్లు మరో ఇంటర్వ్యూలో తెలిపారు. కొత్త మోడల్ కథ అని పేర్కొన్నారు. అయితే నాని- సుజీత్ మూవీకి బ్లడీ రోమియో అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు సినీ వర్గాల్లో కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినా.. అదే ఫిక్స్ అని టాక్.

**భాగ్యశ్రీ బోర్స్ ఫ్యాషన్ ఎల్లప్పుడూ ట్రెండ్‌సెట్‌గా ఉంటుంది**

**శ్రీలీల ఫ్యాషన్ అనేది స్టైల్‌కి కొత్త నిర్వచనం**



# కిల్లింగ్ లుక్స్ తో పాయల్ హొయలు!



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన ఈమె డిసెంబర్ 5 1992న ఢిల్లీలో జన్మించింది.ఎక్కువగా తెలుగు పంజాబీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పాయల్ రాజ్ పుత్ తొలిసారి టీవీ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అలా 2010లో సప్నోన్ సే భరే నైనా అనే సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని ప్రారంభించిన ఈమె.. ఆ తర్వాత ఆఖిర్ బహు భీ తో భేటీ హై, మహా కుంభ్: ఏక్ రహస్య, ఏక్ కహానీ వంటి షోలలో కూడా కనిపించి సందడి చేసింది.

తొలిసారి 2017లో చన్నా మెరేయా పంజాబీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఉత్తమ తొలి నటిగా ఫిలింఫేర్ పంజాబీ అవార్డును దక్కించుకుంది. ఆ తర్వాత 2018లో వీరే కి వెడ్డింగ్ తో హిందీ రంగ ప్రవేశం చేసింది. తర్వాత 2018లో ఆర్ఎక్స్ 100 అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఉత్తమ నటన కనబరిచి ఉత్తమ మహిళ డెబ్యూ విభాగంలో సైమా అవార్డును దక్కించుకుంది.

ఈ చిత్రాల తర్వాత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు ఆర్డిఎక్స్ లవ్ , సీత, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, గిన్నా, మాయా పేటిక వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2023లో వచ్చిన మంగళవారం సినిమాతో మరో సంచలనం సృష్టించింది. ఇందులో తొలిసారి డెవిల్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకుంది. అటు విలన్ గానే కాకుండా ఇటు హారర్ బ్యాక్ డ్రాప్ లో కూడా సినిమాలు చేసి అందరిని అలరించింది.అలా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు బుల్లితెరపై పలు సీరియల్స్ లో వెబ్ సిరీస్ లలో నటించి మెప్పించింది. ఇక అంతేకాదు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది పాయల్ రాజ్ పుత్.. ఇందులో గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె కిల్లింగ్ లుక్స్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. తాజాగా పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

పాయల్ సినిమాల విషయానికి వస్తే.. వెంకటలక్ష్మి అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మొత్తం ఆరు భాషల్లో విడుదల కాబోతున్నట్లు సమాచారం.. ప్రముఖ దర్శకుడు ముని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది ఆరంభంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు సరైన అప్డేట్ లేదనే చెప్పాలి.